## క్లుప్తంగా

### నవనీతమ్మకు వరికూటి ఘన నివాళి



నవనీతమ్మ భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న వరికూటి

**టంగుటూరు:** మండలంలోని కాకుటూరివారి పాలెం వైఎస్సార్ సీపీ ఎంపీటీసీ తొట్టెంపూడి నవనీతమ్మ అనారోగ్యంతో వైజాగ్ ఆసుపత్రిలో చికిత్స పొందతూ మంగళవారం సాయంత్రం మృతి చెందారు. బుధవారం ఆమె భౌతికకాయాన్ని స్వగ్రామానికి తీసుకురాగా వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్చార్జి వరికూటి అశోక్‌బాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎంపీటీసీ మాజీ సభ్యుడు అద్దంకి శేషయ్య, మార్టూరి వెంకట్రావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

### నేడు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలు

**సింగరాయకొండ:** మండలంలోని కలికవాయ గ్రామ సచివాలయంలో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ షేక్ జమీఉల్లా తెలిపారు. అలాగే కొండపి మండలంలోని చోడవరం గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రమణమూర్తి పేర్కొన్నారు. అదే విధంగా జరుగుమల్లి మండలంలోని కె.బిట్రగుంట సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నోడల్ అధికారి ఎం.అంజలీదేవి తెలిపారు. కార్యక్రమాలకు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు హాజరు కావాలని, వలంటీర్లు తమ క్లస్టర్‌లోని కుటుంబాలకు అందిన పథకాల గురించి అవగాహన కల్పించాలని అధికారులు గురువారం వేర్వేరు ప్రకటనల్లో సూచించారు.

### పాఠశాలలు తనిఖీ



రాళ్లపాడులో విద్యార్థుల వర్క్‌బుక్‌లను తనిఖీ చేస్తున్న హెచ్‌ఎం

**లింగసముద్రం:** మండలంలోని జంపాలవారి పాలెం, పెంట్రాల, రాళ్లపాడు, చీమలపెంట తదితర పాఠశాలలను లింగసముద్రం స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ హెచ్‌ఎం యు. మాధవరావు బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో ఉన్న ఒకటి నుంచి ఐదో తరగతి విద్యార్థులు పాఠ్యాంశాలు ఎంత వరకు చదివారని వారి సామర్థ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఈఓ ఆదేశాల మేరకు మండలంలో ప్రతీ పాఠశాలను స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్లు, ఉపాధ్యాయులతో కలిసి తనిఖీ చేస్తున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని పరిశీలించి వారి చదువులను మెరుగుపరచాలన్నారు. ఉపాధ్యాయులు కొండయ్య, జీఆర్‌పీ నరసింహం తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయులు బాధ్యతగా పనిచేయాలి



పెదపట్టపుపాలెం ఉన్నతపాఠశాలను తనిఖీ చేస్తున్న డిప్యూటీ డీఈఓ

**ఉలవపాడు:** ఉపాధ్యాయులు బాధ్యతగా పని చేయాలని డిప్యూటీ డీఈఓ శ్రీనివాసరావు అన్నారు. ఆయన మండల పరిధిలోని పెదపట్టపుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. డీఈఓ ఆదేశాల మేరకు మండల పరిధిలోని పాఠశాలలను ఎంఈఓలు ప్రసాదరావు, రమణయ్య కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో కలసి తనిఖీలు చేశారు. ఉపాధ్యాయుల పనితీరును, విద్యార్థులు విద్యాభ్యాసనాన్ని తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల పనితీరు రికార్డులు, వర్క్‌బుక్ కరెక్షన్ ఇతర రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శివనాగేశ్వరరావు, శ్రీనివాసులు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### డేటా ఎంట్రీ ఆపరేటింగ్‌లో ఉచిత శిక్షణ

**కందుకూరు రూరల్:** స్థానిక టీఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో ఉన్న ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో పీఎంకేవీవై 4.0 పథకం ద్వారా మూడు నెలల అసోసియేట్ డేటా ఎంట్రీ ఆపరేటర్ (కంప్యూటర్) ఉచిత శిక్షణ కోర్సు డిసెంబర్ నుంచి ప్రారంభం అవుతున్నట్లు ప్రిన్సిపాల్ జెహెచ్.హర్షవర్ధన్ తెలిపారు. 18 ఏళ్లు నిండిన యువతి, యువకులు, పదవ తరగతి, ఆ పై అర్హత గల నిరుద్యోగులకు స్వల్ప కాలికా శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 25 నుంచి ఐటీఐ కళాశాలలో ఉచిత శిక్షణ కోర్సులో చేరుటకురి రిజిస్ట్రేషన్ చేస్తారని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోతో కళాశాలలో సంప్రదించాలన్నారు. పూర్తి వివరాలకు 8185955585, 9182491072, 9177460894 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

# మాట తప్పని సీఎం జగనన్న



కనుమళ్లలో పార్టీ జెండా ఆవిష్కరించిన ఎంపీపీ కట్టా శోభారాణి



రావులకొల్లులో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేస్తున్న నాయకులు



కనిగిరిలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న చైర్మన్ గఫార్



జరుగుమల్లిలో సంక్షేమ లబ్ధి డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరణ

**సింగరాయకొండ:** మండలంలోని కనుమళ్ల గ్రామ సచివాయంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం ఎంపీపీ కట్టా శోభారాణి మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా రూ.15.20 కోట్ల లబ్ధి చేకూరినట్లు తెలిపారు. సంక్షేమ లబ్ధిని తెలిపే పట్టికను ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేశారు. సర్పంచ్ మలినేని ఇందిర, కనుమళ్ల పీఏసీఎస్ అధ్యక్షుడు మలినేని వెంకటేశ్వర్లు, గ్రామ నాయకులు నవీన్ రెడ్డి పాల్గొన్నారు.

**టంగుటూరు:** మల్లవరప్పాడు సచివాలయం పరిధిలోని ప్రజలకు రూ.15 కోట్ల లబ్ధి చేకూరిందని ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ తెలిపారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా సంక్షేమ డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ నర్రా జగదీష్‌బాబు, ఉప సర్పంచ్ రామారావు, సచివాలయ కన్వీనర్లు వడ్డెవోలు పద్మావతి, పాటిబండ్ల కమలాకర్, గృహసారథులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

**పొన్నలూరు:** పొన్నలూరు మండలంలోని రావులకొల్లు సచివాలయం పరిధిలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రావులకొల్లు సచివాలయం పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం రూ.17.25 కోట్లతో సంక్షేమ, అభివృద్ధి పనులు చేపట్టిందన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, బెల్లం రవణయ్య, తానికొండ మల్లికార్జున, పోకూరి రవణయ్య, నల్లూరి వెంకట్రావు, నూకతోటి వెంకట్రావు, ఏసుపోగు జీవరత్నం, కాకాని ముసలయ్య, ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

**జరుగుమల్లి:** మండలంలోని కామేపల్లి సచివాలయంలో గురువారం సాయంత్రం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం పరిధిలో ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి పథకాల రూపంలో రూ.19.85 కోట్ల లబ్ధి చేకూరిందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బత్తిన మనోహర్ తెలిపారు. మండల నోడల్ అధికారి ఎం.అంజలీదేవి, పార్టీ నాయకులు చింతల ఆదినారాయణ, ఎంపీటీసీ నూతలపాటి వెంకటేశ్వర్లు, కసుకుర్తి బాలకోటయ్య, సచివాలయ కార్యదర్శి కె.గీత తదితరులు పాల్గొన్నారు.

**మర్రిపూడి:** మండలంలోని కెల్లంపల్లి పంచాయతీలో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.24 కోట్లు ఖర్చు చేసిందని ఇన్‌చార్జి ఎంపీడీఓ సాంబశివరావు తెలిపారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట వేసిందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆరీఫా, చెరుకూరి శ్రీను, ఎం.సుబ్బారావు, శివన్నారాయణ, రాఘవరావు, బాలు పాల్గొన్నారు.

**జగనన్నే మళ్లీ సీఎం కావాలి**

**కనిగిరి రూరల్:** సంక్షేమ పథకాల లబ్ధి కొనసాగాలంటే వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక 8వ సచివాలయంలో కౌన్సిలర్ సయ్యద్ రిజ్వానా ఖాలక్ అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గఫార్ మాట్లాడుతూ నవరత్నాల పథకాలతో కరోనా కష్టకాలంలో సైతం రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి అండగా నిలిచిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎస్ రంగనాయకులరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ సాల్మన్‌లు మాట్లాడుతూ దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచారన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అర్హతే ప్రమాణికంగా ప్రతి ఇంట్లో సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. వైస్ చైర్మన్‌లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, కౌన్సిలర్ సయ్యద్ రిజ్వానలు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతుందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతి ఇంటికి రూ లక్షలనుంచి 20 లక్షల వరకు పార్టీల కతీతంగా సంక్షేమ లబ్ధిని అందచేస్తున్నట్లు చెప్పారు. తొలుత సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును, జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు ఎస్‌కే ఖాజా, కౌన్సిలర్లు శ్రీరాం సతీష్, దాసరి మురళీ, మన్సూర్, ప్యారీజాన్, మీరావలి, జానీ, నాగూర్‌బీ, భారతీ, బాదం సత్యం, చెన్నా సుబ్రహ్మణ్యం, పార్టీ యూత్ అధ్యక్షుడు డాక్టర్ రసూల్, సీహెచ్ కిషోర్, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**పామూరు:** అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎంపీపీ గంగసాని లక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. మండలంలోని పడమటి కట్టకిందపల్లె సచివాలయం పరిదిలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ నిర్వహించారు. ఈసందర్భంగా పథకాల బోర్డ్‌ను ఆవిష్కరించి అనంతరం వీరభద్రాపురంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు.సింగిల్‌విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత, ఈవోఆర్డీ శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, ఎంపీటీసీ గట్లా శివకుమారి, గట్లా విజయభాస్కర్ రెడ్డి, జమీలాబేగం, షేక్.ఖాజావలి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**వెలిగండ్ల:** సీఎం జగనన్న రాష్ట్రంలో సంక్షేమ విప్లవాన్ని సృష్టించారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని ఇమ్మడిచెరువు సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్జల వెంకటరెడ్డి మాట్లాడుతూ సచివాలయాల యూనిట్‌గా తీసుకొని అభివృద్ధి పనులు నిర్వహిస్తూ నిర్మాణాత్మక అభివృద్ధిని చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సచివాలయాల్లో లబ్ధిదారుల వివరాలను స్పష్టంగా తెలియజేస్తూ ప్రజలకు పారదర్శకంగా పాలన అందిస్తోందన్నారు. గత ప్రభుత్వానికి ప్రస్తుత జగనన్న ప్రభుత్వానికి తేడా గమనించి జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. మా నమ్మకం నువ్వే జగనన్న సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. పార్టీ జెండా ఎగురవేశారు. సర్పంచ్ గాలి తిరుపతిరెడ్డి, సింగిల్‌విండో చైర్మెన్ కాకర్ల వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు వై నాగూర్‌యాదవ్, యెలిక నారాయణ, టి నాని, కె వెంకట్రామయ్య, బాలయ్య పాల్గొన్నారు.

**హనుమంతునిపాడు:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగుతుందని మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, గృహసారథుల కన్వీనర్ మద్ది తిరుపతయ్య అన్నారు. బుధవారం ముప్పళ్లపాడు గ్రామ సచివాలయం వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులనైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్ మహన్‌రెడ్డికే దక్కిందన్నారు. కన్వీనర్ యక్కంటి శ్రీనివాసుల రెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, ఎంపీడీఓ కె.లలిత, సచివాలయ గృహ సారథుల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, వైఎస్ మండల ప్రచార కమిటీ అధ్యక్షుడు డి.పిచ్చిరెడ్డి, నోడల్ అధికారి షేక్ షరీఫ్, సర్పంచ్ పల్లపోలు రత్న, తదితరులు పాల్గొన్నారు.

**సీఎస్‌పురం (పామూరు):** పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తోందని తహసీల్దార్ షేక్.నాగూర్ మీరా, ఎంపీడీఓ సీహెచ్.రామచంద్రరావు అన్నారు. మండలంలోని డీజీపేట సచివాలయం పరిధిలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ నిర్వహించారు. ఈఓపీఆర్డీ కె.సుందరరామయ్య, పీఏస్.రమణానాయక్, సుశాంత్, డి.సిద్దయ్య, సీహెచ్.మమత, లక్ష్మి, అనూష పాల్గొన్నారు.



కెల్లంపల్లిలో సంక్షేమ పథకాల బ్రోచర్ ఆవిష్కరణ



మల్లవరప్పాడులో సంక్షేమ పట్టిక ఆవిష్కరిస్తున్న ఎంపీపీ కోటేశ్వరమ్మ



వీరభద్రాపురంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ



ఇమ్మడిచెరువులో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ముప్పళ్లపాడు సంక్షేమ పథకాలు ఆవిష్కరిస్తున్న మాజీ ఎంపీపీ బలరామిరెడ్డి



డీజీపేటలో పథకాల లబ్ధి బోర్డు ప్రదర్శనను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్, ఎంపీడీఓ

## కార్తీక వనభోజన మహోత్సవాన్ని జయప్రదం చేయండి



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న చైర్మన గఫార్, బీసీ కులాల నియోజకవర్గ నాయకులు

**కనిగిరి రూరల్:** కనిగిరిలో ఈ నెల 26న జరగనున్న నియోజకవర్గ స్థాయి బీసీ కులాల కార్తీక మాస వనభోజన మహోత్సవాలను జయప్రదం చేయాలని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ పిలుపు నిచ్చారు. స్థానిక వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో బుధవారం వనభోజనోత్సవాల ఏర్పాట్లపై బీసీకులాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ బీసీ కులాల వనభోజనాలకు అందరూ పాల్గొని బీసీల ఐక్యతను చాటాలన్నారు. కార్యక్రమంలో బీసీ కులాల నియోజకవర్గ నాయకులు పెన్నా వెంకటేశ్వర్లు, పల్లా మాలకొండరాయుడు, కొర్రపాటి ఓబులేసు, ఉప్పలపాటి కొండయ్య, ఎస్‌కే నాయబ్ రసూల్, వేల్పుల వెంకటేశ్వర్లు, ఈర్ల విజయరామరాజు, కంటు గురవయ్య, చీమలదిన్నె వెంగయ్య, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, గ్రోణాదుల చెంచులు, చింతం శ్రీను, నాలీ వెంకటేశ్వర్లు, కొడిపిల్ల ఆంజనేయులు, కేతనబోయిన పెద్దన్న, దేవర వెంకటేశ్వర్లు, కొనంకీ మాల్యాద్రి, పొదిలి తిరుపతయ్య, ఈర్ల శ్రీను, బత్తుల మాల్యాద్రి, కొమ్మిరెడ్డి వెంకటేశ్వర్లు, దాసరి మురళీ, కంటు కేశవ, ఎస్‌కే సమీద్ తదితరులు పాల్గొన్నారు. తొలుత ఏర్పాట్లను పరిశీలించి, అనంతరం బీసీ కులాల నియోజకవర్గ స్థాయి కార్తీక వనభోజనోత్సవాల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

## కుల గణనపై అశ్రద్ధ చేయొద్దు



సింగరాయకొండ : మాట్లాడుతున్న ఎంపీడీఓ జమీఉల్లా

**సింగరాయకొండ:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన కార్యక్రమంపై సిబ్బంది అశ్రద్ధ వహించకుండా సక్రమంగా పూర్తి చేయాలని ఎంపీడీఓ షేక్ జమీఉల్లా తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం కుల గణనపై గ్రామ సచివాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఎంపీడీఓ జమీఉల్లా మాట్లాడుతూ.. ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్ సాయంతో గ్రామ వలంటీర్, గ్రామ సచివాలయ సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి ఈకేవైసీ నమోదు చేయడంతోపాటు వారి ఆర్థిక పరిస్థితి, కులం, ఇతర వివరాలు నమోదు చేయాలని సూచించారు. 1931వ సంవత్సరం తర్వాత ఇన్నేళ్లకు చేపట్టిన కులగణన కార్యక్రమం వల్ల ప్రభుత్వ పథకాల ద్వారా ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరి, ఆర్థికంగా బలోపేతం అవుతారనేదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని వివరించారు. తహసీల్దార్ సీహెచ్ ఉష, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలలు ఆకస్మిక తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న ఎంఈఓ రమణయ్య

**హనుమంతునిపాడు:** మండలంలోని తిమ్మారెడ్డిపల్లిలోని ప్రాథమిక, కోటతిప్పలో ప్రాథమికోన్నత పాఠశాలను ఎంఈఓలు, కాంప్లెక్స్ చైర్మన్లు బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం, మెనూ రికార్డులు, ఉపాధ్యాయుల లెసన్ ప్లాన్స్, విద్యార్థుల హాజరు, విద్యార్థుల వర్కు బుక్స్, నోట్ బుక్స్, తదితర రికార్డులు పరిశీలించారు. విద్యార్థులను తెలుగు, ఇంగ్లిష్‌లో ప్రశ్నలు అడిగి వారి నుంచి జవాబులు రాబట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఆంగ్ల బోధనలో నాణ్యమైన విద్యా బోధను అందించాలన్నారు. ప్రతి సబ్జెక్టులో విద్యార్థు తరువుగా చదవడం రాయడం తెలియాలన్నారు. చదువులో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధఉంచాలన్నారు. మధ్యాహ్న భోజనంలో మెనూ సక్రమంగా అమలు జరిగేటట్లు చూడాలని హెచ్‌ఎంలకు సూచించారు.

## రైతును రాజు చేయాలన్నదే సీఎం లక్ష్యం



గోకులంలో పప్పు శనగ విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ రామన మహాలక్ష్మి

**వెలిగండ్ల:** రైతును రాజు చేయాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎంపీపీ రామన మహాలక్ష్మి అన్నారు. మండలంలోని గోకులం రైతు భరోసా కేంద్రంలో సబ్సిడీపై పప్పు శనగ విత్తన పంపిణీ, విత్తనశుద్ధి చేసే విధానాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రామన మహాలక్ష్మి మాట్లాడుతూ శనగ విత్తనాలు మండలానికి 904 క్వింటాళ్లు మంజూరయ్యాయన్నారు. ఏడీఏ ఈవీ రమణ మాట్లాడుతూ శనగ విత్తనశుద్ధితో తెగుళ్లను నివారించవచ్చన్నారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రామన తిరుపతిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పొల్లా సుబ్రమణ్యం, నాయకులు వై నాగూర్‌యాదవ్, మేడం ఆదినారాయణరెడ్డి, టి/దేవసహాయం, యెలికె నారాయణ, ఏట రంగకృష్ణ, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

### 39.6 మి.మీ వర్షపాతం నమోదు

**సింగరాయకొండ:** మండలంలో బుధవారం రుతుపవనాల ప్రభావంతో కురిసిన వర్షాలతో 39.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ వర్షం వరినారు పోసుకోవడానికి, దుక్కులు దున్నుకోవడానికి ఎంతో ఉపయోగకరమని వ్యవసాయాధికారి సుబ్బారావు తెలిపారు. రాబోయే మూడు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని, వరి పంటకు ఇది ఎంతో మేలు చేస్తుందని వివరించారు.

### నేడు కులగణన సర్వేపై అవగాహన

**హనుమంతునిపాడు:** కులగణన సర్వేపై బుధవారం ఉదయం 11 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కె.లలిత ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ప్రజా ప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్యదర్శులు, వివిధ కులాల సంఘ నాయకులు హాజరు కావాలని కోరారు.

## డ్వాక్రా గ్రూపుల పథకాలు బాగున్నాయ్..

● గుజరాత్ రాష్ట్ర అధికారుల ప్రత్యేక బృందం



సింగరాయకొండ-పెద్ద కనుమళ్లలో బాతుల హేచరీలను పరిశీలిస్తున్న గుజరాత్ రాష్ట్ర అధికారుల బృందం

**సింగరాయకొండ:** రాష్ట్ర ప్రభుత్వం డాక్రా గ్రూపుల ఆర్థిక అభివృద్ధికి చేస్తున్న కృషి బాగుందని గుజరాత్ ఐఏఎస్ అధికారి పుష్పలత అన్నారు. మండలంలోని కనుమళ్ల పంచాయతీ పెద్ద కనుమళ్ల ఎస్టీ కాలనీలోని బాతుల హేచరీలను గుజరాత్ రాష్ట్ర జీవనోపాధుల సంస్థ ఐదుగురు సభ్యుల ప్రత్యేక బృందం బుధవారం పరిశీలించింది. బృందం నాయకురాలు పుష్పలత బాతుల హేచరీల లబ్ధిదారులతో ప్రత్యేకంగా సమావేశమై ఈ యూనిట్ల ఏర్పాటుకు బ్యాంకు ఎంత రుణం ఇచ్చింది, ప్రభుత్వం నుంచి ఎంత సబ్సిడీ లభిస్తుంది, ఈ యూనిట్ల ఏర్పాటు వలన కలిగిన ప్రయోజనాలను, గతం కంటే ఇప్పుడు ఆర్థిక పరిస్థితి ఏవిధంగా ఉంది తదితర విషయాలను తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు.గుజరాత్‌లో కూడా ఇటువంటి యూనిట్ల ఏర్పాటుకు కృషి చేస్తామని డాక్రా గ్రూపు సభ్యుల అర్థికాభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషి బాగా ఉందని ఆమె కొనియాడారు. గుజరాత్ సభ్యుల బృందం ఓమ్‌దేవ్‌సిన్హ్ చుదస్మా, నిమిషా రాత్వా, వీరేంద్ర బాసియా, మయూరి వాడియా ,డిఆర్‌డీఏ పిడి టి. రవికుమార్,సెర్ప్ డీజీఎం ఎం కేశవకుమార్, డీపీఎంలు డేవిడ్, సుబ్బారావు, కృపారావు, ఏపీఎం డి.జయరాజ్, సీసీలు పాల్గొన్నారు.

## జెడ్పీ హైస్కూల్లో ఆర్వో ప్లాంట్ ప్రారంభం

● రూ.1.60 లక్షలతో ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థి నాగయ్య



నాగయ్యను సన్మానిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు

**జరుగుమల్లి:** జరుగుమల్లి జెడ్పీ హైస్కూల్ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని పూర్వ విద్యార్థి మల్లవరపు నాగయ్య పేర్కొన్నారు. తన తండ్రి వీరబ్రహ్మం జ్ఞాపకార్థం పాఠశాలలో రూ.1.60 లక్షలతో నిర్మించిన ఆర్వో ప్లాంట్‌ను బుధవారం నాగయ్య ప్రారంభించారు. పాఠశాలలో 490 మంది బాలబాలికల కోసం నిర్మించిన ఈ శుద్ధ జల కేంద్రం నిర్వహణ బాధ్యతను తానే చూస్తానని స్పష్టం చేశారు. పూర్వ విద్యార్థిని హెచ్‌ఎం ఎంమ్. శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరుగుమల్లికి చెందిన దాత కలికివాయి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పాఠశాలలో భవిష్యత్‌లో చేపట్టే నిర్మాణాలకు అవసరమైన ఇటుకను ఉచితంగా ఇస్తానని హామీ ఇచ్చారు. ఆయనను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు దగ్గుమాటి శంకరరెడ్డి, ఉపాధ్యాయులు ఎల్. శ్రీనివాసరావు, బెజవాడ ప్రసాద్‌రావు, బి.నరసింగరావు, విజయలక్ష్మి, అరుణ, ఎస్‌టీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 27లోగా ఓటు పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలి

● ఈఆర్ఓ నారదముని



కొండపిలో ఎన్నికల విధులపై అధికారులతో సమీక్షిస్తున్న ఈఆర్ఓ నారదముని

**కొండపి(సింగరాయకొండ):** నియోజకవర్గంలోని అన్ని మండలాల అధికారులు ఓటరు ముసాయిదా జాబితాకు సంబంధించి పెండింగ్ దరఖాస్తులు ఈనెల 27వ తేదీలోగా పూర్తి చేయాలని కొండపి నియోజకవర్గ ఈఆర్ఓ నారదముని అన్నారు. కొండపి రెవిన్యూ కార్యాలయంలో బుధవారం ఓటరు ముసాయిదా జాబితాపై సమీక్ష నిర్వహించారు. నారదముని మాట్లాడుతూ.. ఇప్పటివరకు ఓటరు జాబితాకు సంబంధించి 8 వేల అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయని, పొన్నలూరు, కొండపి, జరుగుమల్లి మండలాల్లో తక్కువగా, టంగుటూరు, మర్రిపూడి, సింగరాయకొండ మండలాల్లో ఎక్కువగా పెండింగ్‌లో ఉన్నట్లు వివరించారు. ఈ నెల 27వ తేదీ నుంచి కుల గణన ప్రారంభమవుతుందని కావున ఈలోగా ఓటరు జాబితాకు సంబంధించి పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. బీఎల్ఓలు రోజూ ఎన్నికల విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. ఎన్నికల రోల్ అబ్జర్వర్ పోలా భాస్కర్ సూచన మేరకు మండల తహసీల్దార్లు బీఎల్ఓలు, బీఎల్ఏలకు సమావేశం నిర్వహించి ఇద్దరి మధ్య సమన్వయం చేయాలని, అలాగే బీఎల్ఓలకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని సూచించారు. సింగరాయకొండ, జరుగుమల్లి, కొండపి తహసీల్దార్లు సీహెచ్ ఉష, పి.ఉషారాణి, సింగారావు, ఇతర మండలాల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.